హర్ ఘర్ తిరంగా ర్యాలీ


మంథనిలో జాతీయ జెండాతో మానవహారం


గోదావరిఖని: జాతీయ గీతాలాపనలో నాయకులు

సుల్తానాబాద్: పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఏబీవీపీ రాష్ట్ర సంఘటన మంత్రి తోట లవణ్‌కుమార్ బుధవారం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి రాజీవ్ రహదారి, స్వప్నకాలనీ మీదుగా బస్టాండ్ వద్దకు ర్యాలీ నిర్వహించారు. ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ అజయ్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, సోషల్ మీడియా కోకన్వీనర్, శ్రీపతి సాయితేజ, కరీంనగర్ విభాగ్ హాస్టల్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, జిల్లా కన్వీనర్ రిషి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్, నాయకులు సందీప్, అభి, రాకేశ్, వినయ్, సిద్దార్థ, నితిన్, అన్వేష్ పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల జాతీయ గీతాలాపన

గోదావరిఖని: బీజేపీ నాయకులు బుధవారం స్థానిక అడ్డగుంటపల్లి అబ్దుల్‌కలాం విగ్రహం వద్ద సామూహిక జాతీయ గీతాలాపన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, జిల్లా అధ్యక్షుడు సునీల్‌రెడ్డి, రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య, అరుణ్‌కుమార్, జక్కుల నరహరి, పెద్దపల్లి రవీందర్, సులువ లక్ష్మినర్సయ్య, మూకిరి రాజు, మాదాసు సుధాకర్, పిడుగు కృష్ణ, సునీల్, సురేందర్, ఎత్తిరాజు సురేశ్, అందె రాజ్‌కుమార్, గోపగాని నవీన్‌గౌడ్, మహేశ్, సులువ పద్మ, డాక్టర్ లక్ష్మీవాణి పాల్గొన్నారు.

మంథనిలో భారీ జాతీయ జెండాతో ర్యాలీ

మంథని: మంథనిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో స్థానిక పాఠశాలల విద్యార్థులు 150 మీటర్ల జాతీయ జెండాను చేత పట్టుకొని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

యువత దేశభక్తిని పెంచుకోవాలి

జూలపల్లి: యువత సంస్కృతి సంప్రదాయాలతో పాటు క్రమశిక్షణ, దేశభక్తిని పెంచుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేశ్ సూచించారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులతో మానవ హారం ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య, బొజ్జ సంపత్, అజయ్, మల్లెత్తుల సంతోష్ పాల్గొన్నారు.


సుల్తానాబాద్‌లో ర్యాలీ

సెంటనరీకాలనీలో..

రామగిరి: మండల కేంద్రంలో కల్వచర్ల కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు, బీజేపీ నాయకులు సెంటనరీకాలనీ పలు కూడళ్లలో జాతీయజెండాతో ర్యాలీ నిర్వహించారు. ఎస్సై చంద్రకుమార్, పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి, మండల అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు చల్ల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఈద్గాలో వనమహోత్సవం


మొక్కకు నీరు పోస్తున్న చైర్‌పర్సన్ మమత

పెద్దపల్లిరూరల్: ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా బుధవారం పెద్దపల్లి శివారు చందపల్లి ఈద్గా వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి, కమిషనర్ వెంకటేశ్ మొక్కలు నాటారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా ఇంటింటా మొక్కలు అందించామని, వాటిని నాటి కాపాడాలని సూచించారు. మేనేజర్ శివప్రసాద్‌తో పాటు రమాకాంత్, సదానందం, ఖలీల్, సబ్దర్, ఫారుఖ్, జహీర్, ముకీం, జమిల్ ఉన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి


ఎలక్ట్రిక్ వాహనం విడుదల చేస్తున్న ఎంవీఐ

జ్యోతినగర్: వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని రామగుండం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌రెడ్డి సూచించారు. ఇటీవల మార్కెట్‌లోకి వచ్చిన ఎలక్ట్రిక్ స్కూటర్‌ను కృష్ణానగర్‌లోని బజాజ్ షోరూంలో బుధవారం మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కాలుష్య నియంత్రణకు ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలును ప్రోత్సహించాలన్నారు. బ్రాంచి మేనేజర్ ఒల్లాల రవికుమార్, వినియోగదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సన్మానం

జూలపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన హన్మంతును యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మానుమండ్ల శ్రీనివాస్ సన్మానించారు. బీసీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు పెసరు స్వామి, నాయకులు అమరగాని సాయి, సాగర్ ఉన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

పాలకుర్తి: మండలంలోని జీడీనగర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వభూమిలోని అక్రమ నిర్మాణాన్ని బుధవారం అధికారులు కూల్చివేయించారు. జీడీనగర్ గ్రామ శివారులో పల్లె ప్రకృతివనానికి సమీపంలో సర్వేనెంబర్ 561లో గుర్తుతెలియని వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఇటీవల కొంతమంది కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పాలకుర్తి మండల తహసీల్దార్ జ్యోతి ఆధ్వర్యంలో రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పోలీసుల సహకారంతో అక్రమ నిర్మాణాన్ని తొలగించారు. మండల పంచాయతీ అధికారి సుదర్శన్‌తో పాటు రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

జెండాల పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం యైటింక్లయిన్ కాలనీ బీజేపీ నాయకులు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. కాలనీ షిర్కే బస్‌స్టాప్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహిచారు. వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో దుకాణదారులకు, షాప్ యజమానులకు జాతీయ జెండాలు అందజేశారు. బీజేపీ నాయకులు మూకిరి రాజు, ఆకుల శశికుమార్, దాసరి శ్రీనివాస్, వెంకట్, శ్రీను, పాషా, కుమార్, సాయి ప్రణీత్, హరీశ్ పాల్గొన్నారు.



కమాన్‌పూర్: మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన శ్రీఆదివరాహస్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు దారి కష్టాలు తప్పడం లేదు. గతంలో ఆలయానికి వెళ్లే దారి కుంట కట్టపై నుంచి ఉండగా ఎన్‌టీపీసీ సీఎస్ఆర్ నిధులతో సీసీరోడ్డు ఏర్పాటు చేశారు. కొన్నాళ్లకే సీసీరోడ్డు పూర్తిగా పగుళ్లుబారింది. గతేడాది సింగరేణి సంస్థ డీఎంఎఫ్‌టీ నుంచి రూ.43లక్షలు మంజూరు చేయడంతో పగులు చూపిన సీసీరోడ్డును తొలగించి నూతన రహదారి పనులను ప్రారంభించారు. ఆలయం నుంచి కొంత దూరం వరకు సీసీరోడ్డు ఏర్పాటు చేసినా మిగతా రహదారి పనులు నిలిచిపోయింది. దీంతో చిన్నపాటి వర్షం పడితే రహదారి పూర్తిగా బురదగా మారడంతో స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులు ఇబ్బంది పడుతున్నారు. 16 నుంచి స్వామివారి జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నారు. రహదారి కష్టాలు లేకుండా తగు ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
కాంతరెడ్డి, ఈవో, ఫోన్ నం. 99631 53379

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94403 81258

గాండ్ల తిలకుల సమస్య పరిష్కారానికి సహకరిస్తా


గాండ్ల తిలకుల జిల్లా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: జిల్లా గాండ్ల తిలకుల సంక్షేమ సంఘం కార్యాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. గాండ్ల తిలకుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా సహకారం అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీషర్టుల పంపిణీ



జూలపల్లి: మండలంలోని తెలుకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సీఐ జవ్వాజీ సురేశ్ బుధవారం టీ షర్టులు, షూస్ అందజేశారు. సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు నర్సింహ యాదవ్, మాజీ సర్పంచ్‌లు సొల్లు శ్యాంపద్మ, గొడిసెల రవి ఉన్నారు.

కరెంట్ కట్.. నిలిచిన బ్యాంక్ సేవలు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలో షాపింగ్ కాంప్లెక్స్ ఏరియాలోని ఓ బ్యాంక్‌లో విద్యుత్ సరఫరా లేకపోవడంతో బుధవారం బ్యాంక్‌సేవలు నిలిచిపోయాయి. ఉదయం 10:30కు ట్రాన్స్‌కో సిబ్బంది విద్యుత్ సరఫరా బంద్ చేశారు. బ్యాంక్‌లో ఉన్న జనరేటర్ కొంతసేపటి తర్వాత పని చేయకపోవడంతో ఉదయం 11గంటల నుంచి బ్యాంక్‌కు వచ్చిన కస్టమర్లు సాయంత్ర 4 వరకు వేచిచూసి వెళ్లిపోయారు. విద్యుత్ ట్రాన్స్‌కో అధికారులు సిబ్బందితో ఆ ఏరియాలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు నిమిత్తం ఆయా ఏరియాలకు సంబంధించిన విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఆయా ఏరియాల్లోని ప్రజలు ఇబ్బంది పడ్డారు. బ్యాంక్‌కు వచ్చిన కస్టమర్లు లావాదేవీలు జరగకపోవడంతో ఆందోళన చెందారు. బ్యాంక్ అధికారులు సైతం ఇబ్బంది పడ్డారు.

న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం

గోదావరిఖని: ఇళ్లు లేని బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, మహేశ్వరి అన్నారు. స్థానిక గంగానగర్‌లోని రాజరాజేశ్వరికాలనీ మల్లు స్వరాజ్యం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 18ఏళ్ల క్రితం సీపీఎం భూపోరాటంలో భాగంగా ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం 350మందితో గంగానగర్ సమీపంలో ప్రభుత్వ స్థలంలో మల్లుస్వరాజ్యం కాలనీ ఏర్పాటు చేశామన్నారు. మున్సిపల్‌శాఖ ఇక్కడే రూ.100కోట్లతో ఎస్టీపీ నిర్మాణం చేపట్టడానికి పూనుకోవడంతో పలు దఫాలుగా ఎమ్మెల్యే పక్షాన మహంకాళి స్వామి, దీటి బాలరాజు, మున్సిపల్ కమిషనర్, గోదావరిఖని ఏసీపీలతో చర్చలు జరిపిన పిదప తప్పనిసరి పరిస్థితుల్లో 120 ఇళ్లను కూల్చక తప్పలేదన్నారు. ఇల్లు కోల్పోతున్న వారికి మరోచోట స్థలాలను కేటాయిస్తూ, ప్రభుత్వ పథకం ఇందిరమ్మ ఇళ్లలో మొదటి ప్రాధాన్యం ఇచ్చేందుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. బాధితులు డబ్బులు ఇచ్చిన మాట వాస్తవమేనని, కానీ ఒక్క రూపాయి కూడా తన సొంతానికి వాడుకోలేదని, స్థలాల చదునుకు, కరెంట్, కార్యాలయం నిర్మాణం, వాటర్ కోసం బోర్‌వెల్‌కు మాత్రమే వినియోగించానన్నారు. బాధితులు బండ సరిత, సులోచన, రజిత, మణెమ్మ, అజీమొద్దీన్, సుబ్బారావు, నక్క లావణ్య, స్వరూప, గజ్జెల ప్రమీల పాల్గొన్నారు.

ఆర్జీ-1 జీఎంకు సన్మానం


సన్మానిస్తున్న డబ్ల్యూపీఎస్ నాయకులు

గోదావరిఖని: ఆర్జీ-1 జీఎంగా బాధ్యతలు స్వీకరించిన డి.లలిత్‌కుమార్‌ను బుధవారం ఘనంగా సన్మానించారు. జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డబ్ల్యూపీఎస్ స్పోర్ట్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సన్మానించారు. డబ్ల్యూపీఎస్ చీఫ్ కోఆర్డినేటర్ కిరణ్‌బాబు, గౌరవ కార్యదర్శి సారంగపాణి, సూపర్‌వైజర్ రమేశ్, శ్రావణ్‌కుమార్, వీరారెడ్డి, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏరియా సేఫ్టీ అధికారిగా రాజశేఖర్

రామగిరి: ఆర్జీ-3 ఏరియా సేఫ్టీ అధికారిగా జె.రాజశేఖర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జీఎం కార్యాలయంలో ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకర్ రావును కలిసి రిపోర్ట్ చేశారు. రాజశేఖర్ ఇంతకుముందు భూపాల్‌పల్లి కెటికె-1 గ్రూప్ ఏవోగా విధులు నిర్వహించారు. బదిలీల్లో భాగంగా ఆర్జీ-3 ఏరియా సేఫ్టీ అధికారిగా వచ్చారు.

ఏపీఏ ఏరియా ఇంజనీర్‌గా కె.యాదయ్య

రామగిరి: అడ్రియాల ప్రాజెక్టు ఏరియా గని ఏరియా ఇంజనీర్‌గా కె.యాదయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. జీఎం కె.వెంకటేశ్వర్లుకు రిపోర్ట్ చేశారు. యాదయ్య ఇంతకుముందు శ్రీరాంపూర్ ఏరియా స్టోర్స్ డీజీఎంగా విధులు నిర్వహిస్తూ బదిలీలో భాగంగా ఏపీఏ గని ఏరియా ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

గోదావరిఖనిటౌన్: కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాశ్ 11వ డివిజన్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం గర్భిణులకు సీమంతం, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేపట్టారు. టీచర్స్ విజయ, షమీం, శారద, ఆర్‌పీ సరోజన, ఏఎస్ఎం రమ, ఆశావర్కర్ సృజన, మహిళలు పాల్గొన్నారు.

బొగ్గుబ్లాకుల టెండర్లకు వ్యతిరేకంగా ధర్నా


వినతిపత్రం ఇస్తున్న జేఏసీ నాయకులు

గోదావరిఖని: బొగ్గు బ్లాకుల టెండర్లకు వ్యతిరేకంగా ఆర్జీ-1 జీఎం ఆఫీస్ ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. సంస్థ పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. కార్మిక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ హెచ్ఎంఎస్ అధ్యక్షుడు రియాజ్ అహ్మద్, సింగరేణి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు కామర గట్టయ్య, ఐఎఫ్‌టీయూ నాయకులు నరేశ్, రాజేందర్, యు.రాములు, టీఎస్‌టీయూసీ నేత ఏడుకొండలు పాల్గొన్నారు. అనంతరం ఆర్జీ-1 జీఎంకు వినతి పత్రం అందజేశారు.

ఆర్జీ-3, ఏపీఏ ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే

రామగిరి: 78వ స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా ఆర్జీ-3, ఏపీఏ ఏరియాల నుంచి ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసినట్లు బుధవారం ఆర్జీ-3 ఇన్‌చార్జి పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెంలో నిర్వహించే సింగరేణి ప్రధాన వేడుకల్లో భాగంగా సీఅండ్ఎండీ బలరాం నాయక్ చేతుల మీదుగా ఓసీపీ-1 నుంచి ఈపీ ఆపరేటర్ అబ్దుల్ రజాక్, ఏపీఏ నుంచి ఫోర్‌మెన్ బానోత్ కార్తీక్ పురస్కారం అందుకుంటారన్నారు. సెంటనరీకాలనీ జీఎం కార్యాలయంలో నిర్వహించే ఏరియా స్థాయి వేడుకల్లో ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కె.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఓసీపీ-1 నుంచి ఫోర్‌మెన్ రాజాహరి, ఫిట్టర్ దేవ వెంకటరెడ్డి, ఓసీపీ-2 నుంచి ఈపీ ఆపరేటర్ తిరుపతి, ఈపీ హెల్పర్ కనకయ్య, ఏపీఏ గని నుంచి ఎలక్ట్రీషియన్ కుమార్‌స్వామి, టిండల్ సయ్యద్ దస్తగిరి, సీహెచ్‌పీ నుంచి వెల్డర్ దొడ్ల శ్రీనివాస్ పురస్కారాలు అందుకుంటారని తెలిపారు. ఎంపికైన ఉద్యోగులకు ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు ఎన్.సుధాకర్ రావు, కె.వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు.

వరద కాలువ కాదు.. రోడ్డే



జ్యోతినగర్: నర్రాశాలపల్లె రోడ్డు బుధవారం కురిసిన భారీ వర్షానికి వరద కాలువను తలపిస్తోంది. రోడ్డుపై మోకాలు లోతు నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని ఎస్‌బీఐ బ్యాంకు రాజీవ్ రహదారి నుంచి ఐదో డివిజన్ నర్రాశాలపల్లెకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా ఉండటంతో పాటు వరద నీరు నిలిచిపోవడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. కొన్ని వాహనాలు అదుపు తప్పి గుంతల్లో పడిపోయాయి. వరద నీరు వెళ్లడానికి సైడ్ కాలువను పెద్దగా నిర్మించడంతో పాటు సిల్ట్ తొలగించాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు వాటా చెల్లించాలి

గోదావరిఖని: సింగరేణి లాభాల్లో కాంట్రాక్టు కార్మికులకు వాటా చెల్లించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకన్న కోరారు. బుధవారం ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. అతితక్కువ వేతనాలతో అధిక శ్రమ చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో సంస్థకు లాభాలు వస్తున్నాయన్నారు. ఈనేపథ్యంలో లాభాల వాటాకు కాంట్రాక్టు కార్మికులు కూడా అర్హులే అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సాలిగామ మల్లేశ్, ఇ.నరేశ్, ఎం.దుర్గయ్య, సాంబయ్య, ఎడ్ల రవికుమార్, తిప్పని రామ్‌కీ, పయ్యావుల శ్రీకాంత్, ఎం.రాజేందర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

- **కమాన్‌పూర్ ఎస్సైగా ప్రసాద్**

కమాన్‌పూర్: కమాన్‌పూర్ ఎస్సైగా కె.ప్రసాద్ బుధవారం విధుల్లో చేరారు. ఇంతకుముందు పనిచేసిన మామిడాల చంద్రశేఖర్ వీఆర్ రామగుండం కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు.

- **మండలి డిప్యూటీ చైర్మన్‌కు సత్కారం**

పెద్దపల్లిరూరల్: రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్‌ను ముదిరాజ్ సంఘం నాయకులు బుధవారం సత్కరించారు. ఆసిఫాబాద్‌కు వెళ్తున్న ప్రకాశ్ కాసేపు స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆగారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు బల్ల సత్తయ్య, సంఘం నాయకులు బూతగడ్డ సంపత్, మహేందర్, నర్సింహరాజ్, శ్రీనివాస్, ఉప్పు రాజ్‌కుమార్ ఉన్నారు.

- **హర్కరకు అరుదైన అవకాశం**

రామగుండం: రామగుండంకు చెందిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, పీసీసీ ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్‌రావుకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో పంద్రాగస్టు వేడుకల్లో పతాకావిష్కరణ చేసే అరుదైన అవకాశం దక్కింది. హర్కరకు ఈ అవకాశం దక్కడంపై రామగుండం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- **బదిలీ ఉద్యోగులకు సన్మానం**

సుల్తానాబాద్: బదిలీపై వెళ్లిన ఎంపీవో ఫయాజ్ అలీ, ఏఈ సతీశ్, కార్యదర్శులను ఎంపీడీవో సమావేశ మందిరంలో బుధవారం ఎంపీడీవో దివ్య దర్శన్‌రావు సన్మానించారు. మాజీ ఎంపీపీ బాలాజీరావు, సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు అంతటి అన్నయ్యగౌడ్, ప్రకాశ్‌రావు, ఎంపీవో సమ్మిరెడ్డి, ఎంపీటీసీ, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు ఫకీర్‌యాదవ్, వీరగోని సుజాత, రమేశ్, అరుణ్ కుమార్, విజేందర్, రమేశ్‌గౌడ్, మోహన్‌రెడ్డి బదిలీపై వెళ్లిన కార్యదర్శులు, నూతన కార్యదర్శులు ఉన్నారు.

- **బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం**

గోదావరిఖనిటౌన్: స్థానిక గాంధీనగర్‌లోని గాంధీపార్క్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులను బుధవారం ఎంఈవో ఆరెపల్లి రాజయ్య సన్మానించారు.

- **మహిళల రక్షణ చట్టాలపై అవగాహన**

పెద్దపల్లిరూరల్: మహిళల భద్రత కోసం ప్రభుత్వం పలు చట్టాలను అమలు చేస్తోందని షీటీం ఇన్‌చార్జి మల్లయ్య అన్నారు. పెద్దపల్లి శివారు రంగంపల్లిలోని జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కాలేజీలో బుధవారం అవగాహన కల్పించారు.

- **నేత్రదాత కుటుంబ సభ్యులకు ప్రశంస**

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మీర్జంపేటకు చెందిన రామిని తిరుపతమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. సదాశయ ఫౌండేషన్ సభ్యుల సలహా మేరకు కుటుంబ సభ్యులు తిరుపతమ్మ నేత్రాలను దానం చేశారు. బుధవారం మీర్జంపేటలో తిరుపతమ్మ సంస్మరణ సభ ఏర్పాటు చేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రశంసాపత్రం అందజేశారు.

- **హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలి**

సుల్తానాబాద్: మహిళలు హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సఖి సెంటర్ అడ్మినిస్ట్రేషన్ జిల్లా అధికారి దారవేణి స్వప్న అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ వీవోలతో బుధవారం సమావేశం నిర్వహించారు. సఖి సెంటర్ అందించే ఐదు రకాల సేవలను మహిళలకు అందిస్తుందని, హెల్ప్‌లైన్ నంబర్లు 100, 181, 1098, 112, 1930, 14567 ఉన్నాయని, వీటిని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

- **మురుగు కాలువల్లో పూడికతీత**

రామగిరి: మండలంలోని బేగంపేటలో బుధవారం మురుగుకాలువను శుభ్రం చేశారు.

- **పాముకాటుతో ఆవు మృతి**

పాలకుర్తి: మేతకు వెళ్లిన ఆవును పాము కరవగా సకాలంలో వైద్యం అందకపోవడంతో ఆవు మృతిచెందిన సంఘటన పాలకుర్తి మండలం బామ్లా నాయక్‌తండాలో బుధవారం జరిగింది. తండాలోని బదావత్ రవికి చెందిన ఆవు ఉదయం సమీపంలోని పంటపొలాల వద్దకు మేతకు వెళ్లగా పాముకాటుకు గురైంది. గమనించిన రవి వెటర్నరీ డాక్టర్‌కు ఫోన్‌చేయగా తాను లీవ్‌లో ఉన్నట్లు తెలిపాడని, పశువైద్య అంబులెన్స్‌కు ఫోన్‌చేస్తే వాహనం రిపేర్‌లో ఉందని తెలిపారన్నాడు. దాదాపు రెండుగంటలకు పైగా ఆవు ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడి మృతిచెందిందని బాధితుడు వాపోయాడు. అధికారులు స్పందించి తనకు సాయం అందించాలని కోరుతున్నాడు.